Date:

GOVT DEGREE COLLEGE MARIPEDA MAHABUBABAD DIST
KAKATIYA UNIVERSITY
2022-23 A.Y

మన ఊరు - మన చరిత్ర.

గ్రామం : తాళ్ళ ఊకల్

మండలం : మరిపెడ

జిల్లా : మహబూబాబాద్

రాష్ట్రం : తెలంగాణ

| S.NO | NAME OF THE STUDENT | FATHER NAME | COURSE | YEAR | H.T. No | VILLAGE |
|---|---|---|---|---|---|---|
| 01 | K. BHAVANI | BHASKAR | B.Sc (B.Z.C) | FINAL Yr | 470 21 3013 | THALLAOOKAL |
| 02 | N.SAMATHA | YELLAIAH | B.Sc (B.Z.C) | SECOND Yr | 470 22 3008 | THALLAOOKAL |
| 03 | E.VENKATESH | VENKATAMMA | B.Sc (M.P.C) | SECOND Yr | 470 22 4002 | THALLAOOKAL |
| 04 | T.RAMBABU | VENKANNA | BCOM(C.A) | FINAL Yr | 470 21 2012 | THALLAOOKAL |
| 05 | T.SRAVAN KUMAR | VENKANNA | BCOM (C.A) | SECOND Yr | 470 22 2027 | THALLAOOKAL |
| 06 | P.PRAVEEN | NAGAIAH | B.Sc (B.Z.C) | SECOND Yr | 470 22 3010 | THALLAOOKAL |

**గ్రామం - తాళ్ళఊకల్, మరిపెడ మండలం., మహబూబాబాద్ జిల్లా -506315**

తాళ్ళ ఊకల్ గ్రామ నామ సార్థక్యత గ్రామంలో ఎక్కువ తాటిచెట్లు ఉండటం వలన ఈ గ్రామమునకు తాళ్ళ ఊకల్ అనే పేరు వచ్చినట్లు మౌఖిక ప్రచారం వలన తెలియుచున్నది. ఒకప్పుడు సమృద్ధిగా ఇక్కడ ఇటుకలను తయారుచేసి ఉనుక ఊకతో కాల్చి నాణ్యమైన ఇటుకలను తయారు చేసారు. కావున తాటి వనముల మధ్య ఊక బట్టీలు ఉండటం వలన అప్పటి ఆవాసములకు తాళ్ళ ఊకల్ గా నిర్ణయించిరి కావునా ఇప్పటికే అదే నామము గ్రామమునకు తాళ్ళ ఊకల్ గా స్థిరపడింది. అని స్థానికుల మౌఖిక ప్రచారంలో కలదు.

**జలవనరులు-చెరువు:**



కాకతీయుల పరిపాలనలో త్రవ్వబడిన చెరువు ఇది ఈ చెరువు విశాలమైనది తెలంగాణ ప్రభుత్వం మిషన్ కాకతీయుల భాగంగ పునరుద్ధరించడమైనది. ఇట్టి చెరువు - నీరు వరి పంట పండించుటకు ప్రధాన వనరు చెరువులో నల్లరేగడి మట్టిని పొలాల్లో పోయడం వలన పొలాల్లో భూసారం పెరుగుతుంది అదేవిధంగా గ్రామానికి జలవనరుగా బావులు కూడా కలవు అయితే ఇట్టి బావులలో జలములు సమృద్ధిగా పెరుగుటకు జల సంపద సమృద్ధిగా ఉండుటకు భూగర్భ జల మట్టం పెరుగుటకు చెరువే ప్రధాన కారణం అని చెప్పవచ్చు సాగునీరు కు SRSP Sree Ram Sagar Project కాల్వ ద్వారా - చెరువులోకి నీరు చేరుకునట్లు వనరులు కలదు. అయితే పూర్వపు పాలకులు అయిన కాకతీయులు - మన తెలంగాణలో గొలుసుకట్టు చెరువులు తవ్వించిరి అందువలన ఒక చెరువునిండి మత్తడి పోస్తే అట్టి నీరు మరొక చెరువులోకి చేరుతుంది మళ్ళి ఈ చెరువు నిండి అలుగు పోసినంక మరోక చెరువు నిండునని స్థానికులు చెప్పినారు ఈ విధంగా - ఒక చెరువు నిండి అలుగు పోయడం ఆ అలుగు నీళ్ళతో మరొక చెరువు నిండటం మన తెలంగాణ వ్యాప్తంగ చూడవచ్చును జలవనరుల్లో

బాగంగా బావులు కూడా ఉన్నవి ఇటి బావుల్లో భూగర్భ జలములు సమృద్ధిగా ఉండటం వలన బావుల్లో నీటి మట్టము కూడా పెరిగినది అనగా బావుల్లో జలములు సమృద్ధిగా ఉండటం గమనించనైనది. ఈ విధంగా భూగర్భ జలములు పెరగడానికి వాన నీరును పట్టి ఇంకుడు గుంతల ద్వారా తిరిగి భూమిలోనికి పంపించడం అని గ్రామస్థులు పేర్కొన్నారు అదేవిధముగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాది హామి పథకం ద్వారా గ్రామంలో నీటి వనరులు సమృద్ధి పెరిగెలా చర్యలు చేపట్టడం జరిగింది. నీరు పల్లంలోకి వెళ్ళి వృదా కాకుండా నీటికి అడ్డంగా కట్టలు, చిన్న చిన్న కందుకలు నిర్మించడం వల్ల వర్షపు నీరు భూమిలోకి ఇంకుతున్నది. దీని వల్ల జలసంపదకు లోటు లేనట్లు స్థానికులు చెప్పినారు. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన, మరొక అద్భుతమైన పథకం మిషన్ భగీరధ, ప్రతి ఇంటికి శుద్ధమైన తాగునీరు అందించే ఈ పథకం కూడా మా గ్రామంలో 100 శాతం అమలు అవుతున్నది. చక్కగా ప్రతి ఇంటికి నీటిని నల్లద్వారా ఉచితంగా అందించడం జరుగుతూ ఉంది. వెతలు తీరినవి. "ఇంటింటికి నీరు - వెతలు తీరు" అన్నట్లుగా పరిశుద్ధమైన జలములు ప్రతిగృహమునకు కూడా ప్రభుత్వం ఉచితముగా అందజేయడం జరుగుచున్నది. ఈ గ్రామంలో దీని వలన ప్రజల కష్టాలు తిరినవి. తాళ్ళ ఊకల్ గ్రామ జలవనరుల్లో భాగంగా ప్రదానమైన చెరువు ఇట్టి చెరువు మత్స్య సంపదను కలిగి ఉన్నది. తెలంగాణ ప్రభుత్వం ఉచితముగా చేపపిల్లల పంపిణి వల్ల ముదిరాజు కుటుంబం వారు చెరువులో చేప పిల్లలను పెంచుటకు మత్య శాఖ ముదిరాజు కుటుంబము వారికి ఉచితంగా చేపపిల్లలను పంపిణీ చేయడం జరిగింది. కావున వాటిని పెంచి వాటి ద్వారా - ఆదాయమును పొందుతున్నారు. అట్టి సామాజిక వర్గం సంతోషముగా ఉన్నారు.



వ్యవసాయమునకు, ప్రధాన ఆధారం నీరే కావున, అక్కడ కూడ కొందరు రైతులు తమ వ్యావసాయ భూములలో ఖుష్కి పంటలను పండించుటకై బోరులను కూడా తవ్వించు చున్నారు. ఇట్టి

బోరు బావులలో కూడా జలములు సమృద్ధి గగలవు. గ్రామము అంతా పచ్చని గ్రామస్థులు సంతోషముగా యుండిరి. నీరే ప్రాణాధారము అన్నట్లు నీటిని పొదుపు చేసే బాధ్యత ప్రతి ఒక్క పౌరుడు పై ఉందన్న విషయం గుర్తుంచుకొని గ్రామస్థులు వీటిని వాడుకుంటున్నారు నీటి వనులను కాపాడుతున్నారు. భావితరాలకు నీటి కొరత ఉండకుడదు అని తాళ్ళ ఊకల్ గ్రామస్థులు చైతన్య వంతులై జలవనరుల పట్ల సరైన అవగాహన కలిగి ముక్కలు అదేవిదముగా తాళ్ళ ఊకల్ గ్రామములో జలవనరుల విషయపై జలవనరుల పరిశీలించి నట్లయితే పరిశుద్ధ జలములు ఎంత అవసరమో అంతవరకే అలాగే తాము వాడుకున్న నీరు తది వాడుకుంటారు జలాన్ని వృదా చేవారు. భూమిని చేరుకునేట్లు ఇంటింటికి ఇంకుడుగుంత నిర్మించి యున్నారు. దీని వలన నీరును తిరిగి భూమిలోకి ఇంకింపచేయుట జరుగుతూ ఉన్నది. మురికి నీరు ప్రహించ కనుపడుటలేదు. విదులలో ఎక్కడా మురికి నీరు నిల్వలు ఎక్కడా తాళ్ళ ఊకల్ గ్రామంలో కనబడవు. మురికి నీరు నిలిస్తే దోమలు వచ్చాను అని వారికి తెలియును కాబట్టి తగు చర్యలు తీసుకున్నారు. ఎక్కడ అయిన ఏకారణం చేతనైన నీటి గొట్టములు పగిలినచో వెంటనే తగు చర్యలు చేపట్టి వాటిని మరమ్మత్తు చేయించెదరు. గ్రామ పంచాయితి వారు గ్రామానికి వనరులు కొంత దూరంలో కలవు. గ్రామానికి సమృద్ధిగా గ్రామంలో వ్యవసాయమునకు యోగ్యమైన భూములు కలవు.



వ్యవసాయ భూములలో వరి పంటలు, ఖుష్కి పంటలు అయిన ప్రదానంగా మొక్కజొన్న, పత్తి, పసుపు పంటలు పండిచెదరు. రైతులు కొందరు రైతు పునాస పంటలుగా పెసరు, వేరుశనగ వేయును పండించుచున్నా వాణిజ్యపంటగా మిర్చి, పసుపును కూడా కొందరు రైతులు తము వ్యవసాయ భూములలో పంటలను పండించుచున్నారు. అయితే రైతులు తెలిపిన సమాచారం మేరకు ఇక్కడ మిర్చి పంటకు పలు తెగుళ్ళు వచ్చుట వలన పెట్టుబడి వ్యయం పెరిగిందని రైతులు వాపోయారు. ప్రధాన

వాణిజ్య పంట అయిన పత్తి ద్వారా కొంత మెరుగైన ఆదాయం పొందుతున్నట్లు రైతులు చెప్పసాగినారు. ఒకప్పుడు ఈ గ్రామంలో కందులు, మొక్కజొన్న, సజ్జలు వంటి చిరుదాన్యాలు కూడా సాగు చేసినట్లు వృద్ధ రైతులు పేర్కొన్నారు. అయితే గ్రామంలో ఉన్న కొంత మంది యువ రైతులు చైతన్యవంతులై పంటమార్పిడి పద్ధతులను అవలంబిస్తున్నారు. అదేవిదముగా వ్యవసాయి అదికారుల సూచనమేరకు తగు మొతాదులోనే క్రిమి సంహారకమును వాడుట జరుగుచున్నది అని తెలిపియున్నారు. ఇంకా మరికొంత మంది రైతులు సమాజ అవసరాన్ని, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సహజమైన ఎరువును అనగా పశువుల పేడను గోముత్రాన్ని వాడి పంటలను పండించాలనే ఆలోచన ఉన్నట్లు తెలిపినారు ఇది శుభపరిణామం దీనివల్ల, పాడి పంట పెరుగుతుంది - ఆరోగ్యం కూడా బాగుంటుంది.

**చారిత్రక అంశాలు:**

తాళ్ళ ఊకల్ గ్రామ చారిత్రక అంశాల పరిశీలించి చూడగా చెప్పుకోదగిన విశేషములుకలవు ఇట్టి చారిత్రక అంశములకు ముఖ్యముగా అక్కడి దేవాలయములు ప్రత్యక్ష సాక్షములుగా గానవచ్చుచున్నవి. అక్కడ వాటి ప్రజలు మక్కలి భక్తి భావమును కలిగి ముండుటచే దేవాలయ నిర్మణం చేపట్టిరి. గ్రామం కాకతీయుల పరిపాలన కాలంలో వెలిసినట్లు మౌఖిక ప్రచారం కలదు. ఆ గ్రామములో అనగా తాళ్ళ ఊకల్ గ్రామంలో ఉన్న చెరువు కట్టి వద్ద ఉన్న మైసమ్మ గుడి పరిశీలించినపుడు చారిత్రక పురాతన శిదిలములు, శిలలు, కొన్ని వినవచ్చినవి. మరియు గ్రామం యొక్క చరిత్ర కూడ అద్బుతమైనదని. పోరాటయోదులు ఉన్నారు అలనాడు నిజాం సైన్యం పై అనగ రజాకార్ల తో పోరాటం చేసి సామాన్య ప్రజలను కాపాడిన మొదులు ఉన్నారు. అని చెప్పి విచారించగా అల నాడు అనగా - 1948-51. మద్య జరిగిన తెలంగాణా సాయు పోగటం ఇందులో పాల్గొని సామాన్య ప్రజాని కొనికి రక్షణ కల్పన కల్పించిన శ్రీమస్థులు కూడా ఉన్నారు. భూమికోసం భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోండటంలో కమ్యునిస్తుల ఆద్వర్యంలో ఆకలి దాడులు జరిపిన నిల్వ ఆహార ధాన్యలను అందరికి పంచి పెట్టినట్లు అక్కడి వృద్ధాలు పెరున్నారు చారిత్రిక మొత్తనికి గ్రామానికి సంబంధించి చెప్పుకోదగిన చరిత్రక అంశాలు తాళ్ళ ఊకల్ గ్రామంలో అధికముగా తాటిచెట్లు ఉండటాన్ని గమనించవచ్చు అదేవిదముగా ఒకప్పుడు వరి పొట్టు తో చేసిన ఇటుకలు ను తయారు చేసే వారట, బట్టీలు కాల్చడం ఆవిధముగ కాలక్రమంగా తాళ్ళ ఊకల్ గ్రామంగా నామం స్థిరపడింది అని స్థానికులు మౌఖకంగా చెప్పనారు.

దేవాలయాలు:

1. ఆంజనేయస్వామి దేవాలయం.

2. ముత్యాలమ్మ దేవాలయం.

3. కట్టమైసమ్మ దేవాలయం .



ఇవి అత్యంత ప్రాచీనమైనవిగా పేర్కొనవచ్చును. శాసనాధారాలు పైన ఏమి కనుబడుటలేదు.. తాళ్ళ ఊకల్ గ్రాము ప్రజల జన జీవన విధానాలు అన్ని సామాజిక వర్గాల ప్రజలు ఐకమత్యంగా సోదర భావంగా ఉంటున్నారు. గ్రామంలో వివిధ కుల సంఘాలు కూడా ఉన్నాయి. వారు వారి దేవతల ను ఆయా సమమాల్లో సాముహికంగా ఆ దేవాలయమున వారి కులదైవమైన కు వెళ్ళి పూజిస్తుంటారా, ముఖ్యంగా గాడ్స్ కంఠమహేశ్వర స్వామిని పూజించి బోనాలు సమర్పింస్తుంటారు  అదేవిదముగా. ముదిరాజులు - తమ కుల దైవం అయిన అమ్మవారు పెద్దమ్మ తల్లిని బోనం సమర్పించి మొక్కులు తీర్చు కుంటున్నారు ఆవిదముగా గ్రామ ప్రజలు సుఖ శాంతులతో సంతోషముగా ఉంటున్నారు సామాజిక వర్గల సహ జీవనం అన్ని రకాల సామాజిక ఐకమత్యంగా సామానత్వంగా వర్గం వారు స్వభావంగా, కలిసి మెలిసి ఉంటున్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి ఈ గ్రామం ఒక ఉదహరణగా పెర్కోనవచ్చు. గ్రామంలో ప్రజలు ఒకరి నొకరు గౌరవించుకుంటూ, సోదర సోదరి మనులుగా చక్కగా సంతోషంగా జీవిస్తున్నారు.

**<u>ఆర్థిక అంశాలు:</u>**

గ్రామంలో ఖుష్కి పంటలు పండుతున్నాయి. ఆదేవిశముగా వరి పంటలు కూడా పండుతున్నాయి. అయితే గ్రామంలో జలవనరులు సమృద్ధిగా ఉండటంవలన పంటలు పండుతున్నాయి. గ్రామంలో ఉన్న సారవంతమైన నేలలో వాణిజ్యపంటలు పత్తి, పసుపు, మిర్చి పంట అయితే ఇటీవల మిర్చికి తెగుళ్ళ అధికం అవుతున్నాయి అని రైతులు వాపోయారు. వరి పంటల అనగా వరి కూడా పండుతున్నది. రాగులు.. సజ్జలు, మొక్క జొన్నలు, కందులు కూడా పండించినట్లు వృద్ధరైతులు పేరున్నారు. ఏరకమైన వృత్తులు వారు కలిగి ఉన్నారంటే. ముఖ్యముగా యదవులు, గోర్ల ను పెంచాతున్నారు. ఇందులో, గొర్రెలు పంపిణీ పథకాన్ని పొందిన లబ్ధి దారులు సంతోషముగా ఉన్నారు. అదేవిదముగా - తాళ్ల ఊకల్ గ్రామంలో గౌడన్నలు తాటి కల్లును విక్రయించడం ద్వారా కొంత ఉపాది పొందుతున్నారు.

తెలంగాణ ప్రభుత్వం. గౌడన్నలకు గీత కార్మికులు పింఛను పొంది. గీత కార్మికులుగా గుర్తించి గౌడన్నలకు తెలంగాణ ప్రభుత్వం అర్యులకు పింఛను అందజేయడం వలన వారు సంతోషముగ ఉన్నరు. విద్యత్ సౌకర్యం లేని వారు గ్రామంలో మొట తోలినట్లు ఎత్తుగా ఉన్న ప్రదేశంలో బావి తవ్వి ఎడ్ల ద్వారా తమ భూ భాగంలో ఒక తాడు బొక్కెన ఏర్పాటు చేసి ఎడ్ల సహాయంతో నీటి ని తోడేవారమని వృద్ధ రైతులు చెప్పసాగారు. అదేవిధముగా ఆముదపు దీపాలు, పెట్రమన్ లైట్ కాంతుల మద్య జీవన కొనసాగించినట్లు వృద్ధులు చెప్పి యున్నారు. పాడిపంటలు పశుసంపద తాళ్ళ ఊకల్ గ్రామంలో పాడిపశువులు ఒకప్పటి కంటే ఇప్పుడు తక్కువ అని, తెలుసుకోవడం జరిగింది. పాడిలో భాగంగా గేదెలు, ఆవులు పోషించేవారు ఉన్నారు. ముఖ్యముగా మాంసమునకు వినియోగించే, గొర్రెలు కూడా ఉన్నాయి. గ్రామంలో నాటు కోళ్ళు కూడా బాగానే కనిపించినవి. అందులో దేశవాలి కోళ్ళు మాత్రమే కన్పించినవి, వాటి గుడ్లనే తింటూ వారు పోషకములు పొందుచున్నట్లు పేర్కోనిరి. వీది దీపాలు ఉన్నాయి. వాటి నిర్వాహణ కూడా సమర్థవంతముగా గ్రామ పంచాయితి వారు నిర్వహించుచున్నారు. గ్రామంలో సూర్యాస్తమయం అనగా సూర్యునికాంతి తగ్గగానే, వీధి దీపాలను వెలిగిస్తారు. అందువల్ల చికటి ఉండకుండా వీదుల్లో వెలుగు ఉంటుంది. ప్రజలకు ఇబ్బందులు లేకుండా బాట వెంట నడుచుచు, వెల్లుచూ ఉన్నారు.

**తోటలు వ్యాపారాలు గ్రామంలో లభించే వినోదాలు:**

గ్రామంలో మామిడితోట కలదు. అదేవిదముగా ప్రజల అవసరం దృష్ట్యా చిన్న, చిన్న కిరాణ కోట్లు కిరాణ దుకాణల్లో సామాగ్రు లబించే ఖతా షాప్ లను గమనించవచ్చు. ఇట్టి దుకాణములలో ప్రజలు తమకు అవసరమైన వస్తువులను కొనుకుంటున్నారు. ఉదహారణకీ ఇంట్లోకి వంట చేయడానికి ఉపయోగపడే నూనె, ఉప్పు, పప్పుదినుసులు వంటి వాటికి ప్రజలు అట్టి కిరాణములో కోనుకుంటున్నారు. అయితే ఒకప్పుడు ఇది కూడా ఉండేదట. ఇట్టి కిరణములలో వస్తు మార్పిడి పద్దతి అనగా ప్రజలు తాము పండించిన జొన్నలను సుమారుగా కిలో అనగా శేరు ఆనగ, కిలో ఆ ఆవిదముగ కొట్టులో అనగ కరణములో తమకో అవసరం అమ్మే వస్తువులు తీసుకునేవారమని గ్రామస్థులు పేర్కొన్నారు.

**గ్రామంలో ప్రత్యేక పండుగలు-ఉత్సవాలు:**

శ్రీవణమాసం అనగా ఆగస్టులో, ఆశ్లేష కార్తెలో ముత్యాలమ్మ తల్లికి ఘనముగా బోనమును సమర్పిస్తుంటారు. ఇట్టి బోనాల పండుగ తెలంగాణ ప్రభుత్రంచే రాష్ట్ర పండుగ గా గుర్తింపబడింది. తెలంగాణలో ప్రత్యేకముగ వైభవోపేతముగా జరుపుకునే పండుగలు బోనాలు, బతుకమ్మ. ఇట్టి రెండు పండుగలు గ్రామంలో అన్ని రకాల అన్ని వర్గాలు, అన్న సామజిక వర్గ ప్రజలు కలిసిమెలిసి ఆనందముగ జరుపుకుంటారు. అదేవిదముగా హోళ్ళి మహోత్సవం కూడా ప్రత్యకముగా సంతోషముతో కొత్త పంట, వారి కొత్తబియ్యంతో జరుపుకుంటున్నారు. బెల్లం, పులగం వండి సంక్రాంతి రోజున అందరం భుజిస్తామని చెప్పరు. ఉగాది నాడు దేవాలయంలో భక్తులు ప్రత్యేకముగా పూజలు చేస్తున్నట్లుగా తెలియనైనది. గ్రామీణ పారిశుద్ధ వ్యవస్థ మెరుగ్గానే ఉందని గమనించనైనది. ఇంకుడు గుంతలు నిర్మించడం వలన మురుగు నీరు బయటకు రాకుండా ఎక్కడికక్కడ కట్టడి చేయడమ్మైనది. వాన నీటిని ఒడిసిపట్టి, భూమిలోకి ఇంకుడు గుంతల ద్వారా భూమిలోపలికి పంపడం ద్వారా భూగర్భ జలాలు పెరుగుతున్నవి మరి ము, గ్రామపంచాయితి సిబ్బంది తడి చెత్త, పొడిచెత్తను సేకరిస్తున్నారని గ్రామం చివర్ల, చెత్త డంపింగ్ యార్డ్ నిర్మించడం జరిగింది. కాలుస్త్యాన్ని నివారిస్తుంది. ఇట్టి డంపింగ్ చెత్తను వేరు చేసి మరియు రీసైక్లింగ్ చేసే వస్తువులను వేరు చేయడం జరుగుతుంది తడిచెత్తు, అనగా గృహములోని కూరగాయల వ్యర్థములుతో కంపోస్టు ఎరువును తయారు చేయవచ్చినని గ్రామస్థలు తెలుసుకుని ప్రజలు సుఖ శాంతులతో ఆనందముగా ఉన్నారు. వివిధ వృత్తుల మద్య సమన్వయం కూడా బాగున్నది. ఒకరి కోసం అందరూ అందరికోసం ఒక్కరు. అన్నట్లుగా సోదర భావంతో ప్రజలు ఉన్నారు. పరోపకారం దీన గుణం కలిగిన వారు మెండు

## సాంస్కృతిక అంశాలు:

గ్రామంలో వినాయకచవితి పండుగను అంత్యంత వైభవంగా నిర్వహించుచున్నరు. ఇట్టి గణేష్ నవరాత్రి ఉత్స వాల్లో నాటకాల పోటీలు డాన్సుల్, పాటల పోటీలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినట్లు ప్రజలు చెప్పిచున్నారు. వివిధ సామాజిక వర్గ ప్రజల మధ్య ఆప్యాయత, అనురాగములతో కూడిన పలకరింపులు ఉన్నవి. ఇట్టి గ్రామం ఆదర్శనీయం.. పాడిపంటలతో సస్యశ్యామలంగా ఈ గ్రామం విరాజిల్లుతున్నది.

## గ్రామంలో అక్షరాస్యత:

లక్షల కన్నా అక్షరం మిన్న అన్నట్లు గ్రామంలో అందరూ అక్షరాస్యులు కావాలని వయోజన విద్య అమలు చేయడమైనది. అయితే గ్రామంలో ఉన్న ప్రస్తుత వృద్ధులందరికి అక్షరాస్యతను పొందలేక పోయారు. . గ్రామంలో నిరుద్యోగులు ఉన్నారు. వారు ఉపాది ఆ అవకాశం కోసం ప్రయత్నిస్తున్నట్లు చెప్పినారు. కొంతమంది స్వయం ఉపాదితో సంతోషముగా జీవనం కొనసాగిస్తున్నారు. స్వశక్తి ని నమ్ముకూటే సంపదకి కొదువ ఉండదు అని దృడంగా నమ్మినవారు. గ్రామంలో ఉన్నా శ్రీ స్వయం ప్రతిభ, విజ్ఞానం కలిగి. నిత్యం తమ పరిజ్ఞానాన్ని పించుకుంటూ. కొత్త కొత్త ఆవిష్కరణలు చేసి సమాజానికి ఉపకారం సహాయం చేయంచి విశ్వనవంతులు ఆలోచిస్తున్నారు మంచి మా పరిశీమం మ ది ఒక నిరుద్యోగులు, ఉద్యోగ అవకాశాల కోసం పట్టణ ప్రాంతు లో చేరు కున్నట్లు గమనించనైనది. అయితే, కొంతమంది తమ వృత్తిని నమ్ముకొని జీవిస్తుకుట్లుగా గమనించవచ్చు. తెలంగాణాలో ఉద్యమం పునర్మిర్మాణం తెలంగాణలో ఉద్యమ-పునర్నిర్మాణం. తెలంగాణ ప్రాంతాన్ని పరిపాలించిన ప్రశ నిజాం రాజు నీటి కాలంలో పాలకుల, రజాకార్లను ఎదురున్నారు నీరజేశార్లను అచ్చలు యువకులు, నిజంగా గొప్పవారు. వారి పోరాట గాదల్ని. వారి వారసుల ద్వారా తెలుసుకోవచ్చు. ప్రత్యేక తెలంగాణ, ఏర్పడినంక ప్రజలు అందరూ సుఖ శాంతులతో ఉంటున్నారు తాళ్ళ ఆకల్ గ్రామం - పరిది విస్తృతమైనది. గ్రామం ఆవాసమునకు మొధకమైన్ వ్యవసాయానికి యోగ్యమైన భూములున్నాయి. నేల- చక్కటి వాతావరణం కలిగి ఉన్నది. తాటి వనములతో పచ్చటి పంటలతో గ్రామం చూడ ముచ్చటగా ఉన్నది. తా తెలంగాణక హరిత హారం లో భాగంగా రోడ్లకు ఇరువైపున నాటిన మొక్కలు చక్కగా పెరుగుతున్నవి. ఇవి పూలతో సందర్శకులను ఆహ్వానిస్తున్నవి ఆకట్టుకుంటున్నవి. గ్రామ పరిపాలన, సమర్థవంతముగా నిర్వహించడం జరుగుచున్నదని గ్రామస్థులు. సంతోషం వ్యక్తం చేసారు. ప్రభుత్వ పథకాలు అమలు అవుతున్నాయి. ప్రజలందరూ సుహృద్భావంతో ఉన్నారు స సహృద ములు, దహనములు, ఉత్తములు. తాళ్ళ ఆకల్ ప్రజలు గ్రామంలో వివిధ కులాల మధ్య అన్యోన్యత. సోదర భావం. ఆప్యాయ పలకరింపులు

గమనించవచ్చు. ప్రజల భావనం ఆనందముగా సాగుతున్నది తెలంగాణ వచ్చిన తర్వాత సంతోషాన్ని ప్రజలలో గమనించవచ్చు ఆ ఎందుకుటే తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు గ్రామంలో స్పష్టంగా చూడవచ్చు, అవి ఇంటింటికి. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తగనీరి నల్లాద్వారా వచ్చాచున్నది. హరిత హారం ద్వారా మొక్కలు పెంచుతున్నారు పచ్చదనం కని పిస్తుంది. చెత్త సేకరణకు ప్రభుత్వం ట్రాక్టర్ ఇవ్వడం వలన మరియు పరిపాలన సమర్థవంతముగా ఉండటంవలన గ్రామ పరిశాభ్రముగా ఉన్నది.. ఇంకా తెలంగాణ ప్రత్యేన రాష్ట్రం ఏర్పడినక, తెలంగాణ ప్రభుత్వం వివిధ ప్రజాసంక్షేమ పరకాలు తో వివిధ సామాజిక వర్గం ప్రజలను అభివృద్ధి చేయాలనే గొప్ప సంకల్పంతో అమలు చేస్తూ ఉంది కాబట్టి, ఇట్టి పథకాలను అందిపుచ్చుకొని ప్రజలందరూ సంతోషముగా ఉంటున్నారు.

-సర్వేజనాః సుఖినో భవంతు, -